Registered No. HSE/49.

[Price : Rs.2.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 56] AMARAVATI, MONDAY, 16th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on - 16th December, 2019.

## L. A. BILL No. 56 of 2019.

### A BILL TO AMEND THE JAWAHARLAL NEHRU ARCHITECTURE AND FINE ARTS UNIVERSITY ACT, 2008.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows,-

Short title extent and Commencement.

1. (1) This Act may be called The Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Act, 2019.

(2) It shall come into force on such date as the Government may by notification in the Andhra Pradesh Gazette, appoint.

Amendment of Section 1. Act, 31 of 2008.

2. In The Jawaharlal Nehru Architecture And Fine Arts University Act, 2008 (herein after referred to as a Principal Act) in section 1, in sub-section (1) for the words, "Jawaharlal Nehru", the words, "Dr. Y.S.R.". shall be substituted.

Amendment of Section 2.

3. In the Principal Act, in section 2

(i) in clause (3) for the words, "Jawaharlal Nehru", the words "Dr. YSR" shall be substituted.

(ii) in clause (23) the following words shall be omitted, at the end, namely, - "immediately before the commencement of this Act.".

J. 415/19

Amendment of Section 3.

**4.** In the Principal Act, in section 3

(i) in sub-section (1), for the words, "Jawaharlal Nehru" the words, "Dr.Y.S.R.". shall be substituted.

(ii) for sub-section(S), the following sub-section, shall be substituted, namely,-

"(5) The headquarters of the University shall be located at such a place as determined by the Government within the limits of Kadapa District.".

Amendment of Section 29.

**5.** In the Principal Act, for Section 29, the following shall be substituted, namely,-

"29. The Colleges of Architecture and Fine Arts which were affiliated to or recognized by the Jawaharlal Nehru Architecture and Fine Arts University, Hyderabad at the time of bifurcation of the State and affiliated to the concerned University in the State of Andhra Pradesh subsequent to bifurcation shall be disaffiliated from the concerned University and shall be deemed to be affiliated to or recognized by Dr. YSR Architecture and Fine Arts University.".

Amendment of Secrion 44..

**6.** In the Principal Act, for section 44, the following shall be substituted, namely,-

Option for students to transfer to the Dr. YSR Architecure University.

"44. Any student studying in any college, in any course under Jawaharlal Nehru Architecture and Fine arts University shall be given an option to transfer to the Dr. YSR Architecture and Fine Arts University within such time as the University may determine upon its functioning provided the said courses are available in the University.

Provided that the student availing transfer shall be governed by the syllabi, curricula and the scheme for the conduct of examination and the conferment of degree, diploma or certificate, as the case may be, applicable to student under Dr. YSR Architecture and Fine Arts University.".

Amendment of Section 45.

**7.** In the Principal Act, for section 45, the following shall be substituted, namely,-

allocation shall be taken per A.P. Reorganization Act 2014.

"45. The teacher and other employees of the Jawaharlal Nehru Architecture and Fine Arts University shall be allocated to the State as per the provisions of the Andhra Pradesh Reorganization Act, 2014.".

Omission of Section 46 and 47

**8.** In the Principal Act, sections 46 and 47 shall be omitted.

## STATEMENT OF OBJECTS AND REASONS

Under the special policy of providing a systematic and specialized education in Arts and Architecture, **"Jawaharlal Nehru Architecture and Fine Arts University (JNAFAU)"** was established in Hyderabad. The School of Planning and Architecture, Hyderabad and College of Fine Arts, Hyderabad are the Constituent Colleges of Jawaharlal Nehru Technological University (JNTU), Hyderabad.

Jawaharlal Nehru Architecture and Fine Arts University, Hyderabad is under X Schedule of A.P. Reorganization Act, 2014 and not yet bifurcated. The Government decided to establish **"Dr.YSR Architecture and Fine Art University in Kadapa District"**

The University proposes TWO Constituent Colleges i.e., School of Planning and Architecture and College of Fine Arts within the same Campus with 5 departments under each College. The **School of Planning and Architecture** will have Architecture, Town Planning, Interior Design, Digital Technologies and Building technologies Departments and **College of Fine Arts** will have Photography & Visual Communication, Painting, Applied Art, Sculpture and Animation Departments.

The University will offer Architecture and Fine Arts courses both at Undergraduate, Postgraduate and Doctoral levels.

The proposed University will provide high quality education and placement of students in jobs as is prevalent in Jawaharlal Nehru Architecture and Fine Arts University, Hyderabad. The University will also bring industry interface to carry out industry driven quality research and innovation.

This Bill seeks to give the above effect.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## FINANCIAL MEMORANDUM

The proposal pertains to bringing out an Amendment Act to Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Act, 2019.

The Government shall provide the required funds to Dr.YSR Architecture and Fine Arts University in due course.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(2) of the Bill authorize the Government to issue notification to carry out the purposes of the Act.

The above provision of the Bill regarding Delegated Legislation is thus of a normal type and mainly intended to cover matters of procedure.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUISINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Jawaharlal Nehru Architecture and Fine Arts University (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his Assent under Article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 56వ శాసనసభ బిల్లు

**జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయ చట్టము, 2008ని సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయ చట్టము, 2008 యొక్క 1వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లోని "జవహర్‌లాల్ నెహ్రూ" అను పదములకు బదులుగా "డా. వై.ఎస్.ఆర్." అను పదములను ఉంచవలెను. 1వ పరిచ్ఛేదమునకు సవరణ. 2008లోని 31వ చట్టము.

3. ప్రధాన చట్టము యొక్క 2వ పరిచ్ఛేదములోని,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండము (3)లో గల "జవహర్‌లాల్ నెహ్రూ" అను పదములకు బదులుగా "డా. వైఎస్ఆర్" అను పదములను ఉంచవలెను.

(ii) ఖండము (23)లో చివరగల ఈ క్రింది పదములను వదిలివేయవలెను, అవేవనగా,-

"ఈ చట్టము ప్రారంభమునకు ముందు వెనువెంటనే.".

4. ప్రధాన చట్టము యొక్క 3వ పరిచ్ఛేదములోని,- 3వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉపపరిచ్ఛేదము (1)లో గల "జవహర్‌లాల్ నెహ్రూ" అను పదములకు బదులుగా "డా. వై.ఎస్.ఆర్." అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (5)నకు బదులుగా, ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా,-

"(5) కడప జిల్లా హద్దుల లోపల ప్రభుత్వముచే నిర్ధారించబడునట్టి ప్రదేశములో విశ్వవిద్యాలయ ప్రధాన కార్యస్థానము ఏర్పాటు చేయబడవలెను.".

29వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టము యొక్క 29వ పరిచ్ఛేదమునకు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"29. హైదరాబాదులోని జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయముచే అనుబంధించబడి లేదా గుర్తించబడిన వాస్తు శిల్ప శాస్త్ర మరియు లలితకళల కళాశాలలు రాష్ట్ర విభజన సమయములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని సంబంధిత విశ్వవిద్యాలయమునకు అనుబంధించబడినవి. విభజన దరిమిలా సంబంధిత విశ్వవిద్యాలయము నుండి అనుబంధము తొలగించబడి డా. వైఎస్ఆర్ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయముచే అనుబంధించబడి లేదా గుర్తించబడినట్లుగా భావించబడవలెను.".

44వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టము యొక్క 44వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

డా. వైఎస్ఆర్ వాస్తు శిల్పశాస్త్ర విశ్వవిద్యాలయమునకు విద్యార్థుల బదిలీకి అభిమతము.

"44. జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయము క్రింది ఏదేని కళాశాలలోని ఏదేని కోర్సులను అధ్యయనము చేయుచున్న ఎవరేని విద్యార్థికి, డా. వైఎస్ఆర్ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయములో చేరుటకు అది పనిచేయడం ప్రారంభించిన మీదట విశ్వవిద్యాలయము నిర్ధారించునట్టి సమయము లోపల బదిలీ అభిమతమును ఒసగడం జరుగుతుంది. అయితే విశ్వవిద్యాలయములో సదరు కోర్సులు లభ్యంగా ఉండవలెను:

అయితే, బదిలీ సదుపాయమును వినియోగించుకొను విద్యార్థి, డా. వైఎస్ఆర్ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయము క్రింద విద్యార్థికి వర్తించదగు సిలబస్సు, పాఠ్యప్రణాళిక, పరీక్ష నిర్వహణ మరియు సందర్భానుసారము డిగ్రీ, డిప్లొమా లేదా సర్టిఫికేటు ప్రధానము నిమిత్తము గల పథకము వర్తింపజేయవలెను.".

45వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టము యొక్క 45వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

కేటాయింపు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014ను అనుసరించి జరుగవలెను.

"45. జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయము యొక్క ఉపాధ్యాయుడు మరియు ఇతర ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 నిబంధనలననుసరించి రాష్ట్రమునకు కేటాయించబడవలెను.".

పరిచ్ఛేదములు 46 మరియు 47లను వదిలివేయుట.

8. ప్రధాన చట్టములోని పరిచ్ఛేదములు 46 మరియు 47లను వదిలివేయవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

లలితకళలు మరియు వాస్తు శిల్పశాస్త్రములో శాస్త్రీయమైన మరియు ప్రత్యేకమైన విద్యను సమకూర్చే ప్రత్యేక విధానము క్రింద "జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయము (జెఎన్ఏఎఫ్ఏయు)"ను హైదరాబాదులో స్థాపించడం జరిగింది. హైదరాబాదులోని ప్రణాళిక మరియు వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల పాఠశాల మరియు లలితకళల కళాశాలలు హైదరాబాదులోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము (జెఎన్‌టియు)నకు అంతర్గత కళాశాలలుగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము, 2014 యొక్క అనుసూచి-X క్రింద జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయము ఇంకా విభజించబడలేదు. "డా. వైఎస్ఆర్ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయమును కడప జిల్లాలో" స్థాపించడానికి ప్రభుత్వము నిర్ణయించింది.

ప్రణాళిక మరియు వాస్తు శిల్పశాస్త్ర పాఠశాల మరియు లలితకళల కళాశాల అనే రెండు అంతర్గత కళాశాలలను, ఒక్కొక్క దానిలో 5 శాఖలతో అదే క్యాంపసులోపల ఏర్పాటు చేయడానికి విశ్వవిద్యాలయము ప్రతిపాదించింది. ప్రణాళిక మరియు వాస్తు శిల్పశాస్త్ర పాఠశాలలో వాస్తు శిల్పశాస్త్రము, పట్టణ ప్రణాళిక, ఇంటీరియర్ డిజైను, డిజిటల్ టెక్నాలజీలు మరియు భవన నిర్మాణ టెక్నాలజీల శాఖలను మరియు లలితకళల కళాశాలలో ఫోటోగ్రఫీ మరియు దృశ్య సమాచారము, పెయిటింగు, అప్లయిడ్ ఆర్ట్, శిల్పము మరియు యానిమేషన్ శాఖలను కలిగి ఉండే విధముగా ఏర్పాటు చేయడం జరిగింది.

వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల కోర్సులను అండర్ గ్రాడ్యుయేటు, పోస్టుగ్రాడ్యుయేటు మరియు డాక్టోరల్ స్థాయి రెండింటిలోను, అధ్యయనాలను విశ్వవిద్యాలయము సమకూర్చదలచుచున్నది.

హైదరాబాదులోని జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయములో ప్రబలంగా ఉన్న విధంగానే, ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను మరియు ఉద్యోగాలలో స్థానమును కల్పించడానికి సదరు ప్రతిపాదిత విశ్వవిద్యాలయము సమకూర్చదలచుచున్నది. నాణ్యమైన పరిశోధన మరియు ఆవిష్కరణతో ముడిపడిన పరిశ్రమను నిర్వహించేందుకు, పరిశ్రమ సమన్వయమును సమకూర్చేందుకు కూడా సదరు విశ్వవిద్యాలయము సమకూర్చదలచుచున్నది.

ఈ బిల్లు, పై ప్రభావమును అమలుజరుపుటకు ఉద్దేశిస్తున్నది.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

## ఆర్థిక వివరణ

జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2019కి ఒక సవరణ తీసుకురావడానికి ఉద్దేశించిన ప్రతిపాదన ఇది.

డా. వైఎస్ఆర్ వాస్తు శిల్ప మరియు లలితకళల విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నిర్ణీత కాలములో సమకూర్చడము జరుగుతుంది.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2) అందులో నిర్దిష్టపరచిన విషయముల కొరకు అధిసూచన జారీచేయుటకు ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి.

ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా.ఆదిమూలపు సురేష్

విద్యాశాఖ మంత్రి

పి. బాలకృష్ణమాచార్యులు,

రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.